క్లుప్తంగా

వైద్యశిబిరానికి విశేష స్పందన



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

పుంగనూరు: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అంజుమన్ కమిటీ నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. కమిటీ అధ్యక్షుడు ఎంఎస్.సలీం, కార్యదర్శి ఇబ్రహీం ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 200 మంది వైద్యపరీక్షలు చేసుకున్నారు. కుప్పం పీఈఎస్ మెడికల్ కళాశాల వైద్యులు పాల్గొని వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అంజుమన్ కమిటీ ప్రతినిధులు జబీల్, ఆరీపుల్లా, అహ్మద్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు త్రిమూర్తిరెడ్డి, వరదారెడ్డి, సురేష్, రజ్వీ, కేశవరెడ్డి పాల్గొన్నారు.

గుత్తార్లపల్లె విద్యార్థుల ప్రతిభ



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

కుప్పం: జాతీయస్థాయిలో అక్టోబర్‌లో జరిగిన రంగోత్సవంలో గుడుపల్లె మండలం గుత్తార్లపల్లె జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ముంబైలో ఆర్ట్ అండ్ డ్రాయింగ్ జాతీయస్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల హెచ్‌ఎం తెలిపారు. ఈ పోటీల్లో 8 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్, ఆరుగురు విద్యార్థులకు సిల్వర్ మెడల్, నలుగురికి బ్రాంజ్ మెడల్, ముగ్గురు ట్రోఫీ సాధించినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు 21 మంది విద్యార్థులు ఇంటర్నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్‌కు ఎంపిక చేసినట్లు ఉపాధ్యాయులు నారాయణ తెలిపారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వీరు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

రైతులను విస్మరిస్తే పుట్టగతులుండవు



మాట్లాడుతున్న కాటమయ్య

పలమనేరు: రైతులను విస్మరిస్తే బీజేపీకి పుట్టగతులుండవని ఏపీ రైతు సంఘ నాయకులు కాటమయ్య హెచ్చరించారు. రైతాంగ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పలమనేరులో బైక్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు జనార్దన్, ఉమాపతి, మునిరత్నం, గౌరి, చెన్నకేశవులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర సలహాదారుగా నూరేషా



నూరేషా



అశోక్‌కుమార్‌రెడ్డి

రొంపిచెర్ల: ప్రజాసంకల్ప వేదిక మీడియా జర్నలిజం రాష్ట్ర సలహాదారుగా రొంపిచెర్లకు చెందిన గుమ్మూరుడు నూరేషాను నియమిస్తూ ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాదిరి రంగసాయిరెడ్డి నియమక పత్రాలను అందజేశారు. తిరుపతిలోని యూత్ హాస్టల్‌లో ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. అలాగే రొంపిచెర్లకు చెందిన దేవలపల్లె అశోక్‌కుమార్‌రెడ్డిని ప్రజాసంకల్ప వేదిక మీడియా జర్నలిజం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

ఆటో యూనియన్ సభలను విజయవంతం చేద్దాం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

ఐరాల: చిత్తూరు జిల్లా ఆటో యూనియన్ మొట్టమొదటి మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ఆటో యూనియన్ నాయకుడు విజయ్‌కుమార్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు దాసరిచంద్ర పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ చిత్తూరు నగరం మ్యాంగో మార్కెట్ వద్ద నిర్వహించనున్న మహాసభలను జయప్రదం చేయాలని వారు తెలిపారు.

కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

చిత్తూరు కార్పొరేషన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిరసన వ్యక్తం చేశారు. నగరంలోని గాంధీ విగ్రహం వద్ద ఆదివారం నిరసన తెలిపిన నాయకులు నాగరాజన్, గంగరాజు, సురేంద్ర మాట్లాడారు. రైతులకు నష్టం కలిగించే నల్ల చట్టాన్ని తీసుకురావడం దారుణమన్నారు. ఏనుగుల దాడుల నుంచి కాపాడాలని కోరారు. నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

- వాడవాడలా గణతంత్ర దినోత్సవం
- రెపరెపలాడిన జాతీయ జెండా

వాడవాడలా 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. విద్యార్థులు వివిధ దేశనాయకుల వేషధారణల్లో అలరించారు. నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు పురస్కారాలు ప్రదానం చేశారు.



రొంపిచెర్ల పీహెచ్‌సీలో జెండా ఆవిష్కరణ



పుంగనూరు కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న న్యాయమూర్తి కృష్ణవంశీ



పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో..

పలమనేరు: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమణారెడ్డి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ప్రభాకర్, సీఐ కార్యాలయం వద్ద సీఐ నరసింహరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఏఎంసీలో సెక్రటరీ సంజీవకుమార్, పీఏసీఎస్‌లో రఘునాథ్, గ్రంథాలయంలో రిటైర్డ్ ఉద్యోగులు, కళామందిరంలో తులసీనాథంనాయుడు, ఏపీ ఎన్జీఓలు, పయణి నేతృత్వంలో మాజీ సైనికోద్యోగులు బైక్ ర్యాలీ, జెండా వందనం చేశారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డా.మమతారాణి, కోర్టుల వద్ద న్యాయమూర్తులు, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ సోమసుందర్‌రెడ్డి జెండావిష్కరణ చేశారు. సచివాలయాల వద్ద సర్పంచులు, పట్టణంలోని వార్డు సచివాలయాల్లో కౌన్సిలర్లు, టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి.

రొంపిచెర్ల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ ఇందిర, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దినేష్‌కుమార్‌నాయక్, బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంలు మోహన్‌రెడ్డి, లక్ష్మీదేవి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ సరళ, కస్తూర్బా గురుకుల పాఠశాలలో ప్రత్యేక అధికారి సుజాత, రొంపిచెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఇబ్రహీంఖాన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రొంపిచెర్లలో పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, కార్యదర్శులు సత్యంరెడ్డి, శేఖర్‌రెడ్డి, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ హరిబాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ షేక్ షావలి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ధనుంజయరెడ్డి, తహసీల్దార్ హుస్సేన్, సర్పంచ్ హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): మండల పరిషత్ కార్యాలయంలో ఏఓ మునిరాజా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయసింహ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటేశ్వరులు, ఎంఆర్‌సీలో ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండా ఆవిష్కరించారు.



బైరెడ్డిపల్లెలో జెండా ఆవిష్కరణ

కుప్పంలో..

కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయంలో వీసీ ఆచార్య దొరస్వామి జాతీయ జెండాను ఎగుర వేశారు. రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య కె.శ్యామల, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కుప్పం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ భరత్ క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో, కడా, తహసీల్దార్, మండల పరిషత్, పోలీస్ సర్కిల్ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

సదుంలో..

సదుం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 3,336 అడుగుల భారీ త్రివర్ణ పతాక ఊరేగింపులో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ హరిబాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ షేక్ షావలి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీపీ ధనుంజయరెడ్డి, తహసీల్దార్ హుస్సేన్, హెచ్‌ఎం జయకుమార్‌రెడ్డి, సర్పంచ్ హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: స్థానిక కోర్టు ఆవరణలో న్యాయమూర్తి కృష్ణవంశీ, మున్సిపాలిటీలో కమిషనర్ మధుసూదన్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాసులు, రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ పాఠశాలలో డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు చెంగారెడ్డి, రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జాతీయజెండా ఎగురవేశారు. గూడూరుపల్లె జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం మహేష్‌నారాయణ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ స్వాతంత్ర్యసమరయోధుల వేషధారణలో అలరించారు.



బైరెడ్డిపల్లెలో విద్యార్థినుల మానవహారం

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ అనిల్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప, ఎంపీడీఓ బాలాజి జాతీయ జెండాను ఎగురవేశారు. జెడ్పీటీసీ సుష్మకీర్తి, మాలమహానాడు మండల శాఖ అధ్యక్షుడు మంజునాథ్, ఎంఈఓలు గోపాల్‌రెడ్డి, తులసీరామ్, ఈఓపీఆర్డీ శారదాదేవి, రీసర్వే డీటీ రమేష్‌బాబు, ఏఓ భాస్కర్ పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యువరాజు, పట్టణంలోని సచివాలయం–1 ఆవరణలో సర్పంచ్ పీఎస్.లక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ తమీమ్, ఎంఈఓలు చంద్రశేఖర్, మురుగేష్, ఈఓ శివశంకర్, వైఎస్సార్‌సీపీ కార్యదర్శి పీఎస్.నాగరాజు, నేతలు కుమార్‌రాజా, పీఎస్ హరి పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో

బైరెడ్డిపల్లె: రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ మాధవరాజు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ పరుశురాముడు, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓలు సుబ్రమణ్యం, వేణుగోపాల్‌రెడ్డి, సచివాలయాల వద్ద ఆయా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. బైరెడ్డిపల్లె బాలికల పాఠశాల విద్యార్థులు మానవహారం నిర్వహించారు. చిత్తూరులో నిర్వహించిన గణతంత్రదినోత్సవ వేడుకల్లో కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ టీచర్ అప్సానాకు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేసి కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.



బైరెడ్డిపల్లె: చిత్తూరులో పురస్కారం అందుకుంటున్న అప్సానా

గుడుపల్లెలో..

గుడుపల్లె: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండాను ఎగురవేశారు. ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీడీఓ రాధాక్రిష్ణ, తహసీల్దార్ సీతారాం, ఎస్‌ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు. పీఈఎస్ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపల్ హెచ్‌ఆర్ క్రిష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

చౌడేపల్లిలో..

చౌడేపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ రామ్మూర్తి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ హనుమంతునాయక్, ఎంఆర్సీ కార్యాలయం వద్ద ఎంఈఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మ, బోయకొండలో ఈఓ ఏకాంబరం, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రాంభూపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.



రొంపిచెర్ల కేజీబీవీలో జాతీయగీతం ఆలపిస్తున్న విద్యార్థినులు



పలమనేరు ఏఎంసీ వద్ద..



పలమనేరు ఏరియా ఆస్పత్రి వద్ద..



రొంపిచెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో..



సదుం ఎంపీడీఓ కార్యాలయంలో..



సదుం: ర్యాలీని ప్రారంభిస్తున్న పెద్దిరెడ్డి



పుంగనూరు మున్సిపల్ కార్యాలయంలో..



పుంగనూరులో..



చౌడేపల్లిలో..



కుప్పం ద్రవిడ వర్సిటీలో..



కుప్పం ఎమ్మెల్సీ కార్యాలయంలో నేతలు



గుడుపల్లెలో..



పెద్దపంజాణిలో..



వి.కోటలో..



వి.కోటలో..

ఉత్తమ సేవలకు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న వంశీకృష్ణ,




డీఎంహెచ్ఓ నుంచి అందుకుంటున్న నాగరత్న





కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న లీలామాధవి, సీఐ మల్లేశ్ యాదవ్











కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న సంజీవకుమార్, ఎఫ్‌బీఓ సుబ్రమణ్యం, ఏపీఎం హరిప్రసాద్, ఎస్‌ఐ నరేష్, కడా కార్యాలయాధికారి కిరణ్‌కుమార్

పలమనేరు: స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి సంజీవకుమార్‌కు గణతంత్ర వేడుకల సందర్భంగా సేవా పురస్కారాన్ని జిల్లా అధికారుల నుంచి ఆదివారం అందుకున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ఏఎంసీల కంటే పలమనేరు మార్కెట్ ఈ దఫా పన్నుల వసూళ్లలో తొలిస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. దీంతో ఈయన పనితీరును మెచ్చి జిల్లా స్థాయి అవార్డును దక్కించుకున్నారు. దీంతో స్థానిక ఏఎంసీ సిబ్బంది ఆయన్ను అభినందించారు.

సేవలకు ప్రశంసాపత్రం

సదుం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిందుకు ఏపీయం హరిప్రసాద్ కలెక్టర్ సుమిత్ కుమార్‌గాంధీ చేతుల మీదుగా, చెరుకువారిపల్లె సచివాలయం ఆరోగ్య కార్యకర్త నాగరత్న డీఎంహెచ్ఓ సుధారాణి చేతుల మీదుగా చిత్తూరులో ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారికి పలువురు అభినందనలు తెలియజేశారు.

ముగ్గురికి ప్రశంసాపత్రాలు

రామకుప్పం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం చిత్తూరులో జరిగిన వేడుకల్లో రామకుప్పం మండలంలో ఉత్తమ సేవలు అందించిన ముగ్గురు ఉద్యోగులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. అందులో పంద్యాలమడుగు బీట్ ఎఫ్‌బీఓ సుబ్రమణ్యం, బల్ల ఎఫ్‌బీఓ హరిబాబు, బైపరెడ్లపల్లి వెల్ఫేర్ అసిస్టెంట్ చక్రధర్ ఉన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, డీఎఫ్ఓ భరణి, జిల్లా సంక్షేమ అధికారి రాజ్యలక్ష్మి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఉత్తమ సేవకు ప్రశంసాపత్రాలు

చౌడేపల్లి: జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ చేతుల మీదుగా ఎంపీడీఓ లీలామాధవి ఉత్తమ సేవా పథకం పురస్కారం అందుకున్నారు. అలాగే దుర్గసముద్రం సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వంశీకృష్ణకు సోషియల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాజ్యలక్ష్మి నుంచి పురస్కారం అందుకున్నారు.

అధికారులకు ప్రశంసాపత్రాలు

కుప్పం: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ చేతుల మీదుగా కుప్పం పలువురు అధికారులు చిత్తూరులో ప్రశంసాపత్రాలు అందుకున్నారు. కుప్పం రూరల్ సీఐ మల్లేశ్‌యాదవ్, శాంతిపురం ఎస్‌ఐ నరేష్, కడా కార్యాలయాధికారి కిరణ్ కుమార్ చిత్తూరులో ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

గణతంత్ర నిబంధనలు గాలికి

- అధిక ధరలతో మద్యం విక్రయాలు
- ఇష్టానుసారంగా చికెన్ అమ్మకాలు

పలమనేరు: మున్సిపాలిటీ పరిధిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిబంధనలు గాలికొదిలేశారు. మద్యం విక్రయాలు, మాంసం అమ్మకాలు, దాబాలు, హోటళ్ల నడపరాదని పలమనేరు మున్సిపల్ అధికారులు ముందుగానే హెచ్చరించారు. ఎక్సైజ్ అధికారులు సైతం తాము దాడులు చేస్తామని తెలిపారు. కానీ నేడు మద్యం షాపులుండవని తెలిసి ముందుగానే ఆయా షాపు నిర్వాహకులు భారీగా బెల్టుషాపులు, ఏజెంట్లకు డబ్బు లేకుండానే మద్యాన్ని అందించేశారు. దీంతో రిపబ్లిక్ డే రోజున సాధారణ రోజులకంటే ఎక్కువగా మద్యం డెలివరీ అయిపోయింది. దీన్ని ఆసరాగా చేసుకున్న బెల్టుషాపులు, మద్యం ఏజెంట్లు గణతంత్ర దినోత్సవం రోజున అన్నిరకాల బ్రాండ్లపై క్వార్టర్‌కు రూ.50 నుంచి రూ.80 దాకా అధిక ధరలకు అమ్మి సొమ్ముచేసుకున్నారు. ముఖ్యంలో గ్రామాల్లో అయితే మద్యం ఏరులైపారింది.

మాంసం విక్రయాలకు కొదవలేదు

మున్సిపాలిటీలో ఎక్కడా మాంసం, చికెన్ దుకాణాలు తెరవకపోయినా పట్టణ ఆవాసాల్లో భారీగా చికెన్ అమ్మకాలు జోరుగా సాగాయి. ఇక చేపలు యథేచ్ఛగా లభ్యమయ్యాయి. కొందరు వ్యాపారులు ఫోన్ ద్వారానే మాంసాన్ని ఇళ్ల వద్దకే అందజేశారు. పల్లెల్లో అయితే నిషేధాలు అసలు తెలియలేదు. దీంతో అన్ని చోట్ల చికెన్ దుకాణాల్లోనే చికెన్ విక్రయాలు జరిగాయి.